నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
17 నవంబర్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## అడ్రస్ లేని..
# ఆహార భద్రత!?



(గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో)

ఒకవైపు కాలుష్యం కోరసాచి ప్రజల ఆయువును తగ్గిస్తోంది. దీనికి తోడు ఆహార కల్తీ సైతం ప్రజారోగ్యానికి పెను ప్రమాదంగా పరిణమించింది. ముఖ్యంగా వ్యవస్థాగత లోపాలే కల్తీరాయుళ్లకు వరంగా మారుతున్నాయి. ఆహార భద్రతకు సంబంధించి ఆయా జిల్లా లకుఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఇటీవల ర్యాంకులు ప్రకటించింది. ఈ జాబితాలో, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచాయి. ఇటీవలి కాలంలో ఆహార కల్తీ సమస్యఅధికమవుతోంది. చట్ట ప్రకారం ఆహార కల్తీ పెద్ద నేరం. అది రుజువైతే ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కింద కనిష్ఠంగా ఆరునెలలు, గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయల దాకా జరిమానా విధిస్తారు. అయితే, కల్తీరాయుళ్లకు శిక్షలు పడుతున్న దాఖలాలు మనకు పెద్దగా కనిపించవు. 3

- కల్తీ నిరోధక చట్టానికి తూట్లు
- లోపించిన నిఘా
- చోద్యం చూస్తున్న అధికారులు
- శాంపిల్స్ సేకరణలో మీనమేషాలు
- రాష్ట్రంలో కనిపించని ఫుడ్ పరీక్షా కేంద్రం

ఆహార పదార్థాలు కల్తీ నిరోధకచట్టం నీరుగారి పోతోంది. దీనివల్ల ఆహార భద్రతకు ముప్పువాటిల్లింది. తాగే ద్రవపదార్థాలు నుండి నిత్యం తినే ఆహార పదార్థాలు యదేచ్ఛగా కల్తీ అవుతున్నాయి. ఈ కల్తీ ని అదుపు చేయాల్సిన ఆ శాఖ అధికారులు లంచాలకు మరిగి నిద్రపోతున్నారు. కొన్నిచోట్ల కల్తీలు చేస్తున్న వ్యక్తులు దొరికినా అధికారులు నామ మాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. గతరెండు మూడేళ్ల నుంచి నమోదైన కేసుల్లో ఎంతమందికి శిక్షలు పడ్డాయి?. ఎంత మంది షాపులను సీజ్ చేశారు ? అనే ప్రశ్నలకు అధికారుల వద్ద సమాధానం లేదు. నిత్యావసర వస్తువుల్లో కూడా నిత్యం కల్తీ కలుపుతూ అనారోగ్యకరమైన ఆహార పదార్థాలను ప్రజలకు కొంతమంది వ్యాపారులు అంటగడుతున్నా చర్యలు లేవు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఆహార పరీక్ష కేంద్రం లేకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ప్రభుత్వం స్పందించి ఆహార పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. కార్పొరేషన్ లో, మున్సిపాలిటీల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేదు... పాలు, నెయ్యి, నూనె, ఉప్పు, పప్పు, నిత్యం వంట వండే పదార్థాలు కూడా కల్తీ కావటం దారుణ విశేషం...

## శాసనసభలో సమస్యలపై
# గళమెత్తిన గళ్ళ



- వీధి కుక్కల బెడద లేకుండా చేయాలని విజ్ఞప్తి

గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి ప్రజాసమస్యగా ఉన్న వీధి కుక్కల బెడద పై తన గళాన్ని వినిపించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్లా మాధవి రాష్ట్రంలో వీధి కుక్కల సమస్య అధికంగా ఉన్నదని ఇది అత్యంత చిన్న సమస్యలాగా కనిపించిన కూడా, అత్యంత జఠీలమైన సమస్య అని, రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధికి 10 నుండి 15 కుక్కలు చేరి ప్రజలను గాయపరుస్తున్నాయని, ఈ కుక్కల దాడిలో మిగతా 3లో...

# టిడ్కో ఇళ్లపై దారుణ మోసం



- జగన్‌కేమో వందల కోట్ల ప్యాలెస్‌లు, పేదలకు సెంటు స్థలాల్లో ఇళ్లా?
- టిడ్కో ఇళ్లలో గుత్తేదారులు, లబ్ధిదారులు నష్టపోయిన తీరుపై అసెంబ్లీలో లఘు చర్చలో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతిపేదవాడికి సొంతిళ్లు ఇవ్వాలన్న తెలుగుదేశం గత ప్రభుత్వంలో సంకల్పాన్ని నాశనం చేయడమే కాకుండా, ప్రజల్ని అతిదారుణంగా మోసం చేసిన దుర్మార్గపు పాలన జగన్‌దని అసెంబ్లీలో ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నిప్పులు చెరిగారు. జగన్‌కేమో రూ.వందల కోట్ల ప్యాలెస్‌లు, పేదలకేమో సెంటు స్థలాల్లో ఇళ్లా అని ధ్వజమెత్తారు. పేదల గృహనిర్మాణంపై గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి టిడ్కో ఇళ్లే నిదర్శనమని ఆయన వాపోయారు. వివరాల్లోకి వెళితే 2014-19 మధ్య 7లక్షల టిడ్కో ఇళ్లను మంజూరు అయ్యాయని అందులో మొదటిదశగా 4లక్షల 50 వేల ఇ ళ్లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరిగిందన్న ఆయన వాటిల్లో 2019 నాటి 3లక్షల 13వేల 832 ఇళ్లు 90శాతం పూర్తి చేశామన్నారు. అలాంటి తరుణంలో ఒక్కఅవకాశమంటూ అధికారంలోకి వచ్చిన జగన్ నాశనం చేశారన్నారు. శనివారం అసెంబ్లీలో ఈ మేరకు టిడ్కో ఇళ్లపై స్వల్ప కాలిక చర్చలో జగన్, వైకాపా ప్రభుత్వ వైఫల్యాలపై మిగతా 3లో...

# సీనియర్ జర్నలిస్టులకు ఘన సత్కారం



గుంటూరు, మేజర్ న్యూస్: సుదీర్ఘమైన పాత్రికేయవృత్తిలో సమాజ హితం కోసం, ప్రజల శ్రేయస్సుకు ఉత్తమ కథనాలు, సలహాలు సూచనలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు సత్కారం జరిగింది. శనివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుంటూరు బ్రాడీపేట ఎస్ హెచ్ ఓ కార్యాలయం నందు ఘన సన్మానం జరిగింది. కార్యక్ర మానికి గుంటూరు జిల్లా జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసి మల్ల రాజేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఫలాన్ని ఆశించ కుండా సమాజ సేవకు అంకితమై సమాజంలోని మంచి చెడులను ప్రజలకు వివరిస్తూ.. నిత్యం వారిని చైతన్య పరుస్తూ పాత్రికేయ వృత్తిలో సీనియర్లైన పాత్రికేయులను తెలుగుజర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించుకోవటం అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధికోసం ఏర్పాటు చేసిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తొలి కార్యక్రమంగా నవంబర్ 16న జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని సీనియర్ పాత్రికేయ మిత్రులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బోడపాటి సుబ్బారావు మాట్లాడుతూ భవిష్యత్తులో జర్నలిస్టులకు.. వారి కుటుంబాలకు అండగా భరోసా ఇవ్వడం కోసం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. త్వరలో గుంటూరు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం ఉంటుందని, ఆ కార్యక్ర మానికి పలువురు పెద్దలు హాజరవుతారని తెలిపారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యదర్శి షేక్ లాల్ అహ్మద్ మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు మాపై నమ్మకంతో పెట్టిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని సూచించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు ఆళ్ల వీరభద్రరావు (భద్రం), కుమార్ రాజా, సుభాని నాగేశ్వరరావు, సాయికుమార్ లను తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసి మల్ల రాజేష్, కార్యదర్శి షేక్ లాల్ అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబశివరావు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులు భాస్కర్ లు ఘన సన్మానం నిర్వహించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయని... సంఘం అభివృద్ధి కోసం తన వంతు పాత్ర నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా ఏర్పడిన తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం కమిటీని ప్రముఖ పారిశ్రామికవేత్త హరి వెంకట సతీష్ కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజేష్, ఖలీల్, ప్రకాష్, కాలేశా మహేష్, శంకర్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## కాటూరి పబ్లిక్ స్కూల్ ను సందర్శించిన జాహ్నవి



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామంలోని కాటూరి పబ్లిక్ స్కూల్ ను బహుముఖ ప్రజ్ఞాశాలి దంగేటి జాహ్నవి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో కాటూరి పబ్లిక్ స్కూల్ కు ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు తెలుసుకొని పాఠశాల డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావును అభినందించారు. విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటుగా, ప్రయోగాలపై పట్టు కల్పించటం కాటూరి పాఠశాలకే సాధ్యమని జాహ్నవి కొనియాడారు. అందువల్లనే గ్రామ%శీ% లో ఉన్న ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... బహుముఖ ప్రజ్ఞాశాలి జాహ్నవి తమ పాఠశాలకు రావటం సంతోషకరమన్నారు. వివిధ దేశాలకు చెందిన 16 మంది వ్యక్తులు ఉన్న మినీ రాకెట్ ను వాతావరణం లోకి ప్రయోగించి.. సురక్షితంగా ల్యాండ్ చేసిందని చెప్పారు. ముఖ్యంగా వాతావరణం యొక్క అపూర్వమైన నమూనాలు రూపొందించడానికి ప్రోగ్రాం సిద్ధం చేసిందని వివరించారు. అనంతరం జాహ్నవిని డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ కాలనీల సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శిగా : నారాజోషి ఎన్నిక



గుంటూరు, మేజర్ న్యూస్ ఈనెల 9, పదవ తేదీ హైదరాబాదులో ని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ఆడిటోరియంలో జాతీయ కాలనీల సంక్షేమ సంఘం 11 వ జాతీయ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలలో ఉన్న సంఘాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ పట్టణాలలో నగరాలలో ని కాలనీలలో నివసిస్తున్న నిర్వాసితుల సమస్యల గురించి చర్చించి కొన్ని తీర్మానాలు చేశారు. తీర్మానాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఈ సందర్భంగా కాలాని అసోసియేషన్ లో పనిచేసిన వారికి జాతీయస్థాయిలో ఉత్తమ సేవా అవార్డులు ఇచ్చారు. అందులో భాగంగానే గుంటూరు నగరంలోని మల్లికార్జునపురం కాలనీ అసోసియేషన్, తెలుగు నాడు ప్రజా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా జోషి కి జాతీయ ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. ఈ సమావేశంలో నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో నారా జోషి ని జాతీయ సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నూతన కార్యవర్గ ంలోకి ఐదుగురు సభ్యులను ఎన్నుకున్నారు. కెఎస్ఆర్ మూర్తి విశాఖపట్నం, ఎం దుర్గాప్రసాద్ విశాఖపట్నం, ఉదయ్ కిరణ్ విశాఖపట్నం, కే.గంగాధర రామారావు విజయవాడ, నారా జోషి , గుంటూరు తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి వెండి కిరీటం సమర్పించిన నెల్లూరి



మాచవరం, మేజర్ న్యూస్: మాచవరం మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో శ్రీ రేణుక మహిసాసుర మర్ధిని అమ్మవారికి కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయ అర్చక స్వామి జాన పాటి సీతారామశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామని వాసి అయిన నెల్లూరి రామారావు కుమారుడు నరసింహ రావు ధర్మపత్నీ మాధవి అమ్మవారికి లక్ష యాభై వేలు విలువ చేసే వెండి కిరీటం నాగపడిగ అమ్మవారికి సమర్పించారు ఈ సందర్భంగా దేవాలయంలో మహిళలు కార్తీక దీపారాధనలుచేసిన్నారు కార్యక్రమములో బండ్ల శ్రీనువాసరావు కృష్ణ మూర్తి హనుమంతరావు రామయ్య అన్నదాన నిర్వహించారు

## ద్విచక్ర వాహనాలు ఢీకొట్టుకున్న ప్రమాదంలో ఒకరు మృతి



మాచవరం, మేజర్ న్యూస్: మాచవరం మండలం తురక పాలెం గ్రామం వద్ద శనివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి ఎదురుగా ఢీకొట్టుకోవడంతో తీవ్ర ప్రమాదం ఏర్పడింది ఈ ప్రమాదంలో పిన్నెల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి తురకపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైా తురకపాలెం గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ వలి మృతి చెందాడు సంఘటన జరగగానే వెంటనే స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేయగా శతకాతులను వాహనంలో తరలిస్తుండగా మస్తాన్వలి మృతి చెందాడని మిగిలిన ఇరువురిని పిడుగురాళ్ల ప్రైవేటు వైద్యశాలకు తరలించారు సంఘటన స్థలానికి మాచవరం ఎస్సై సతీష్ చేరుకొని వివరాలు సేకరించి బాధితుల ఫిర్యాల మీదకు కేసు నమోదు చేశారు తురకపాలెం గ్రామానికి చెందిన షేక్ దరియా వలి తీవ్ర గాయాలయ్యాన్ని తెలిపారు.

# విద్యార్థులకు డిబెట్ కార్యక్రమం



మాచర్ల, మేజర్ న్యూస్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం మాచర్ల శాఖ గ్రంథాలయం నందు తొలిప్రధాని జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్రపై విద్యార్థులకు డిబేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ చర్చలో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 5–7 తరగతులలకు చెందిన విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ చేసిన పోరాటం, దేశ ప్రధానిగా ఆయన పాలనా విధానాలు, రచయిత, పండితుడు, చరిత్రకారుడుగా ఆయన చూపిన ప్రతిభను చర్చించారు. భారత రాజకీయ లలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంబి శ్రీనివాసరావు, కేలం ఆదినారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పిచ్చమ్మలు న్యాయ నిర్ణయ తలుగా వ్యవహరించారు. విద్యార్థిని విద్యార్థులు డిబెట్ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె. ఫణిభూషన్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోలిశెట్టి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఐక్యతా వేదికలుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### శాసనసభ చీఫ్ విప్ జీవీ

**గుంటూరు మేజర్ న్యూస్:** సమాజంలో వేలాది మందిని ఒకచోట సమైక్యంగా కలపడానికి, సంతోషంగా ఉంచడానికి మంచివేదికలుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉపయోగపడతాయనీ, శాసనసభ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అందుకే అలాంటి కార్యక్రమాలు ఎంత ఎక్కువ జరిగితే అంత మేలు అని అభిప్రాయ పడ్డారు. ఈటీవీ లైఫ్ ఆధ్యాత్మిక ఛానల్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ ఆధ్వర్యంలో గుంటూరు నగరం జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్ మైదానంలో నిర్వహించిన ఈటీవీ కార్తీక దీపోత్సవంలో శాసనసభ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. కార్తీక దీపోత్సవానికి సహకరించిన స్పాన్సర్లకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవంలో పాల్గొన్న వేలాదిమంది మహిళలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈటీవీ ఏర్పాటు చేసిన ఈ కార్తీక పౌర్ణమి దీపోత్సవం కార్యక్రమం ఇంత గొప్పగా జరగడం, వేలాదిమంది తరలిరావడం చాలా సంతోషకరమన్నారు. మిగిలిన ఆధ్యాత్మిక సందర్భాలకు, వేడుకలు కార్తీకమాసం, ఈ నెలలో చేసే పూజలకు మధ్య ఎంతో తేడా ఉంటుందన్నారు. ఈ పవిత్ర పుణ్య మాసం సందర్భంగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కేంద్రాల్లో కార్తిక దీపోత్సవం వంటి బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న ఈనాడు-ఈటీవీ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పూజలు,



వేద పండితుల ఆశీర్వచనాలు చాలా చక్కగా జరిగాయన్న జీవీ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ పరమేశ్వరుడు అందరినీ ఆశీర్వదించాలని, ప్రతి సంవత్సరం ఇలాగే ఈటీవీ వారిచే ఇలాంటి చక్కటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. స్వర్గంలో దేవతలందరూ ఆ పరమేశ్వరుడిని కొలిచిన విధంగా ఎంతో ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ కార్యక్రమం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# జర్నలిజం జర్నలిస్టులు పుస్తకావిష్కరణ

### పుస్తకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**గుంటూరు మేజర్ న్యూస్:** రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం-జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) ప్రత్యేక పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ నందు శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర జర్నలిస్టులకు మంత్రి పార్థసారథి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్ట్ రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు జర్నలిజం బేసిక్స్ పుస్తకం తనను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. అదే విధంగా కొత్తగా జర్నలిజం లోకి ప్రవేశించే యువకులకు ఈ పుస్తకం ఒక దిక్సూచి వలె ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజంలో బేసిక్స్ నేను కూడా తెలుసుకోవటానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో జరుగుతున్న మంచి చెడులను వివక్షతా రహితంగా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీతో, చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగగలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం, జర్నలిస్టులు మెడకాయల మస్తాన్ రావు,బత్తుల సాంబశివరావు, లోకం చెప్పని నిజం ఎడిటర్ ఎస్.కె రఫీ, తెలుగుదేశం పార్టీ మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, ఈపూరిస్ టీవీ18 డైరెక్టర్ డాక్టర్ ఈపురి శేషగిరి, వినుకొండ నజరేత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అడ్రస్ లేని ఆహార భద్రత

(మొదటిపేజీ తరువాయి)

ప్రజారోగ్యం పట్ల సంబంధిత అధికారుల అలసత్వమే దీనికి కారణం.

**అరకొరగా నమూనాల సేకరణ**

ఆహార పదార్థాల నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐను కొలువు తీర్చారు. విపణిలో విక్రయించే ప్రతి ఆహార పదార్థానికి ఈ సంస్థ అనుమతి పత్రం (లైసెన్స్) తప్పనిసరి. దీని ఆమోదం లేకుండానే నాసిరకం ఆహార పదార్థాలెన్నో అందమైన ప్లాస్టిక్ ప్యాకెట్లలో మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. కల్తీ ఆహారం మూలంగా గుండె, కాలేయం, మూత్రపిండాలు, చర్మ సమస్యలు తలెత్తుతాయి. దానివల్ల ఎంతోమంది జీర్ణాశయ అల్సర్ల బారిన పడుతున్నారు. కొందరిని క్యాన్సర్లు సైతం చుట్టుముడుతున్నాయి. నాసిరకం సరకులతో కొందరు ఆహార పదార్థాలను తయారు చేసి తక్కువ ధరకే విపణుల్లోకి వదులుతున్నారు. చౌకగా లభిస్తున్నందువల్ల ఎక్కువ మంది వాటికి ఆకర్షితులై రోగాలుకొనితెచ్చుకొంటున్నారు. ఇదిలా ఉండగా డిటర్జెంట్ పొడి, యూరియా తదితరాలు కలిపి కృత్రిమ పాలను తయారుచేస్తున్న ఉదంతాలూ తరచూ ప్రసార మాధ్యమాల్లో కనిపిస్తున్నాయి. తేనెలో బెల్లంపాకం, టీపొడిలో రంపపుపొట్టు, అల్లం పేస్టులో అరటిదుప్ప గుజ్జు, కాఫీపొడిలో చింతపిక్కల పొడి... ఇలా ప్రతిదాన్నీ కల్తీ చేస్తున్నారు.

గతంలో మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, కిరాణా దుకాణాలు, పాలకేంద్రాలు తదితరాల్లో అప్పుడప్పుడూ తనిఖీలు జరిపే వారు. ఆయా పదార్థాల నమూనాలను తీసుకొని ప్రయోగశాలలకు పంపే వారు. ఆహార పదార్థాల నమూనాలు తీసుకునే అధికారాన్ని వారికి తొలగించి, జిల్లా కేంద్రాల్లో ఉండే గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు అప్పగించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలో గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లే నమూనాలు సేకరిం చాలి. సిబ్బంది కొరత కారణంగా ఇది సక్రమంగా సాగడంలేదు. ఇటీవలి కాలంలో రోడ్ల కూడళ్ల వద్ద బిరియానీ, పానీపూరి, బజ్జీల బళ్ల సంఖ్య పెరుగు తోంది. వాటిలో వాడే కారం, నూనెల నాణ్యతను ఎవరూ తనిఖీ చేయడం లేదు.మరోవైపు కొందరు అధికారుల అవినీతి, అలసత్వాలు నమూనా సేకరణనుదెబ్బతీస్తున్నాయి. ఆహార పదార్థాల్లో కల్తీని కనిపెట్టేందుకు ఆకస్మిక తనిఖీలు జరపాలి. కొందరు అధికారులు ముందుగానే సమాచారం చేరవేసి అక్రమార్కులకు సహకరిస్తున్నారు. ముందుగా ఏర్పాటు చేసిన నమూనాలను మొక్కుబడిగా సేకరించి ప్రయోగశాలలకు పంపుతున్నారు. దానివల్ల ఆహార కల్తీలకు పాల్పడుతున్న వారు శిక్షల నుంచితప్పించుకొంటు న్నారు. జిల్లా కేంద్రంలో పనిచేసే కొందరు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల పనితీరువల్లా అక్రమార్కులకు మేలు కలుగుతోంది. సిబ్బంది కొరత సాకుతో ఎక్కువగా కల్తీకి గురయ్యే పాలు, కారం, నూనె, నెయ్యి, తేనెవంటి వాటి నమూనాలను అతి తక్కువ సంఖ్యలో తీస్తున్నారు. వాటిని సకాలంలో ప్రయోగశాలలకు పంపడంలేదు. వాటి నుంచి వచ్చిన కల్తీ నివేదికలపై సకాలంలో న్యాయస్థానాల్లో క్రిమినల్ కేసులు నమోదు చేయడంలేదు. ఒక వేళ నమోదు చేసినా, వాటి పురోగతినీ సమీక్షించడం లేదు. ఇవన్నీ అక్రమార్కులకు వరంగా మారాయి. పటిష్ఠ చర్యలు అవసరం ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నఆహార కల్తీని నిలువరించాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి.

ఆహార కల్తీ చట్టాలను పటిష్ఠంగా అమలుచేసి, అక్రమార్కులకు శిక్షలు పడేలా చూడటం తప్పనిసరి. అవసరమైతే చట్టాన్ని సవరించి, గతంలో మాదిరిగా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నమూనా సేకరణ బాధ్యతలు అప్పగించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఆహార పరీక్షా కేంద్రం లేకపోవడంతో నమూనాలను హైదరాబాద్‌కు పంపాల్సి వస్తోంది. దానివల్ల అధిక వ్యయం, కాలహరణం తప్పడంలేదు. సర్కారు స్పందించి వెంటనే ఆహార పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రజలు సైతం ఆహార కల్తీలపై అప్రమత్తంగా ఉండి, ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలి.

## టిడ్కో ఇళ్లపై దారుణ మోసం

(మొదటిపేజీ తరువాయి)

తూర్పారాబట్టారు జీవీ. ఒక్క రూపాయికే ఇళ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఏడాదికి 5లక్షల ఇళ్లు చొప్పున 25 లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వంలో 90% పూర్తయిన ఇళ్లను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. చివరకు 50శాతం, లక్షా 67వేలు మాత్రమే పూర్తి చేశారన్నారు. ఇళ్లు పూర్తి కాలేదు సరికదా... నెలనెలా డబ్బులు కట్టమని బ్యాంకుల నుంచి నోటీసులు వచ్చి నష్టపోయారన్నారు. టిడ్కో ఇళ్ల కోసం రూ.17 కోట్లు వడ్డీ కింద చెల్లించాల్సి వచ్చిందన్నారు, పేదలు కట్టిన డిపాజిట్లు కూడా తిరిగి చెల్లించలేదన్నారు. వినుకొండలో 4వేల 96 టిడ్కో ఇళ్లొస్తే నాడు 1200 ఇళ్లు చకచకా 80% పూర్తి చేశామని వైకాపా అయిదేళ్లలో కనీసం వాటిని పూర్తి చేయలేదన్నారు. సెంటు స్థలాల పేరుతోనూ జగన్ మోసం చేశారన్నారు జీవీ. జగనన్న కాలనీలను ఊడరగొట్టి అవీ పూర్తి చేయలేదన్నారు. ఈ పరిస్థితు ల్లోనే రానున్న ఏడాది, రెండేళ్లలో ప్రణాళికాప్రకారం టిడ్కో ఇళ్లు పూర్తి చేసి పేదలకివ్వాలని మంత్రి నారాయణను కోరారు.

## శాసనసభలో సమస్యలపై గళమెత్తిన గళ్ళ

(మొదటిపేజీ తరువాయి)

అనేకమంది చిన్నారులు చనిపోయిన ఘటనలు ఉన్నాయన్నారు. ప్రతి రోజు వేకువజామున పనుల్లోకి వెళ్ళే పారిశుధ్య కార్మికుల మొదలు, అర్ధరాత్రుల సమయాల్లో పనుల్లోకి వెళ్ళే వారికి వీధి కుక్కలు సవాలు విసురుతున్నాయని, స్థానిక ప్రజలు,జంతు సంరక్షణ ప్రతినిధులు, పంచాయితీ, మున్సిపల్, కార్పొరేషన్ అధికారుల భాగస్వామ్యముతో ఒక నిర్ణయం తీసుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే గల్లా మాధవి విజ్ఞప్తి చేశారు.

## 29న ప్రధాని మోదీ రాష్ట్రానికి రాక..!

### ఏపీకి రూ 80 వేల కోట్ల పెట్టుబడులు ..!!

### ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రధాని మోదీ ఏపీ పర్యటన ఖరారైంది. ఈ నెల 29న మోదీ ఏపీకి రానున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు అసెంబ్లీ వేదికగా ప్రధాని పర్యటన గురించి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారికంలోకి వచ్చిన తరువాత ప్రధాని పాల్గొంటున్న తొలి అధికారిక కార్యక్రమం కావటంతో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ కేంద్రంగా రూ.80 వేల కోట్ల పెట్టుబడులతో స్థాపిస్తున్న గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు.

**ఏపీలో ప్రధాని మోదీ**

ప్రధాని మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఈ నెల 29న ప్రధాని మోదీ ఎన్టీపీసీ రూ.80వేల కోట్ల పెట్టుబడులతో స్థాపించనున్న గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లతోపాటు గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులకు శంకుస్థాపన లో పాల్గొంటారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన చేసారు. ఈ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో ఇప్పటికే 1200 ఎకరాలు కేటాయించింది. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లో 20 గిటావాట్ల విద్యుత్తును ఎన్టీపీసీ ఉత్పత్తి చేయనుంది. ఈ రెండు భారీ ప్రాజెక్టుల వల్ల నాలుగేళ్లలో 48వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.

**ప్రధానికి సీఎం చంద్రబాబు స్పెషల్ విజ్ఞప్తి**

**చంద్రబాబు చర్చలు**

ఇప్పటికే కేంద్రం నుంచి అమరావతి, పోలవరం కు సంబంధించి కేంద్రం పలు నిర్ణయాలు తీసుకుంది. విశాఖలో రైల్వే జోన్.. అమరావతి నూతన రైల్వే లైన్ పనుల ప్రారంభం ప్రధాని చేతుల మీదుగా చేయించాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ పర్యటన సమయంలోనే విశాఖ రైల్వే జోన్ పనులను సైతం ప్రధాని ప్రారంభించే అవకాశం ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్తున్నారు. ఒక మీడియా సంస్థ నిర్వహిస్తున్న సదస్సులో పాల్గొంటారు. పలువురు కేంద్ర మంత్రులతోనూ సమావేశం కానున్నారు. రైల్వే శాఖ మంత్రితో సమావేశం సమయంలో విశాఖ రైల్వే జోన్ పనుల ప్రారంభ ముహూర్తం పైన నిర్ణయం తీసుకోనున్నారు.

**ప్రధాని రాక వేళ**

అమరావతి పనులు వచ్చే నెల నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో కేంద్ర మంత్రివర్గం అమరావతి కి 54 కిలో మీటర్ల మేర కొత్త రైల్వే లైన్ కు ఆమోదం తెలిపింది. ఈ పనుల ప్రారంభం ప్రధానితో చేయించాలని చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఢిల్లీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగే అవకాశం ఉంది. ఇక.. అమరావతి ఔటర్ రింగ్ రోడ్ భూ సేకరణ నిధులు భరించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. ప్రధా ని పర్యటన ఖరారు కావటంతో.. కూటమి నేతలు ఈ టూర్ ను ప్రతిష్ఠాత్మ కంగా తీసుకుంటున్నారు. ప్రధాని రాక వేళ భారీ ఏర్పాట్లకు నిర్ణయించారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం

మాచర్ల, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాల్లోని 25 ఉన్నత పాఠశాలల్లోని 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపికచేసి నేషన్ బిల్డర్ అవార్డులు అందించి, ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక వైభవ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ అమ్మానాన్నల తర్వాత గురువు స్థానం చాలా గొప్పదని, పిల్లల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, బాధ్యతతో కూడుకుందని తెలిపారు. కెపిసి సిమెంట్స్ జిఎం వి. వెంకటరమణ మాట్లాడుతూ పిల్లల్లో ర్యాంకుల కన్నా విద్యార్థుల నడవడిక, వినయం, క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనే నైపుణ్యాలు పొంపొందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ రామకోటయ్య, అవార్డులన ప్రదానోత్సవ కన్వీనర్ జెవికెఎస్. ప్రసాద్, రోటరీ క్లబ్



అధ్యక్ష, కార్యదర్శిలు కొండవీటి కృష్ణకుమారి, కార్యదర్శి నిమ్మగడ్డ సురేఖ, కోశాధికారి అన్నపురెడ్డి లక్ష్మీ, కార్యక్రమ దాతలు కాళంగి నాగేశ్వరరావు, డాక్టర్ మురహరిరావు, రోటరీ సభులు ఇక్కుర్తి నరసింహారావు, టి. సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, నాగూర్వలి, రామ్మూర్తి, మేడం నాగేశ్వరరావు, పందిరి నరసింహారావు, డాక్టర్ దశరథ, తుమ్మల రాధ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం ఆత్మీయం

- 40 ఏళ్ల తరువాత మిత్రుల కలయిక
- తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్న స్నేహితులు



మాచర్ల, మేజర్ న్యూస్: 40 ఏళ్ళ క్రితం ఆడిపాడారు. ఆ తరువాత విడిపోయారు.సుదీర్ఘ జీవన ప్రయాణంలో విభిన్నదారుల్లో సాగి వివిధ వృత్తులు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణించారు. ఒక్కసారి చిన్ననాటి స్నేహితులను కలుసుకోగలిగితే చాలు అనుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న సుమారు 50 మంది చిరునామాలను సేకరించారు. 1983–84 బ్యాచ్ 10వ తరగతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శనివారం మరోసారి విజయపురిసౌత్ లోని అదే పాఠశాలలో ఒకే వేదికపై చేరుకున్నారు. ఒక్కసారిగా అందరిలో ఉద్వేగం పరస్పర పలకరింపులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి గురువులు బేగ్ మాస్టర్,ప్రభాకర్ లను పూలదండలు, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చాంద్ పాషా,వై.రంగనాయకులు, డివిసుబ్బారావు, కె.భాస్కర్ రావు, వసంత, శ్యామల,రత్నకుమారి, ఏ.చిన్నా నాయక్, శంకరమ్మ, లూసి, అనురాధ, జ్ఞానకుమార్, వినయతుల్లా, విల్సన్,వెంకటేశ్వర్లు, ప్రభాకర్, చింతమల్ల శ్రీనివాస్,రాజు,యోగి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 19న ఎస్కెబిఆర్ కళాశాలలో జాబ్ మేళా

మాచర్ల, మేజర్ న్యూస్: డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మరియు సీడాప్ అధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజీరావు శనివారం తెలిపారు. పట్టణంలో శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్మేళా నిర్వహిస్తున్నామని, మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాకు పలు రకాల కంపెనీలు



హాజరవుతాయని, విద్యార్హతను బట్టి రూ.12,000 నుండి 35,000 రూపాయల వరకు జీతం ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి చదివిన, 35 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతి యువకులు అర్హులని తెలిపారు.

బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూకు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. మరింత సమాచారం కొరకు ఆర్. కిరణ్ నాయక్ 7842747682, పి. శ్రీకాంత్ 9492158153 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

గుంటూరు, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఇన్ టైమ్ లో సిటీజన కు క్వాలిటీగా సమాధానం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. శనివారం సాయంత్రం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్ లో జిల్లా స్థాయి సెకండ్ లెవల్ ఆఫీసర్లకు నిర్వహించిన రెడ్రెసెల్ గ్రీవెన్స్ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాధ్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిటిజన్ అందించిన దరఖాస్తులకు సంబంధించి సిటిజన్ కు తప్పకుండా ఎండార్స్ మెంట్ ఇవ్వాలన్నారు. ఇన్ టైమ్ లో నాణ్యతతో కూడిన సమాచారాన్ని అందివ్వాలని , దరఖాస్తు మీ శాఖకు సంబంధించినది కాకపోతే సంబంధిత శాఖకు పంపించాలన్నారు. ఎంక్వయిరీ చేయకుండా, సిటీజన్ కు తెలియకుండా దరఖాస్తును క్లోస్ చేయవద్దని తెలిపారు. మనం ఏమి చెప్పదలచుకున్నామో అది వారికి అర్థం అయ్యేలా తెలియజేయాలని , నిర్లక్ష్యం వహించరాదన్నారు. దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళకుండా చూడాలని, శని, ఆదివారాల్లో పరిష్కరించాలసిన దరఖాస్తులను ముందు రోజే పరిష్కరించాలని , లేనిచో బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళతాయన్నారు. సియంఓ నుండి అందిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ఇన్ టైమ్ లో నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రెడ్రసల్ గ్రీవెన్స్ పరిష్కారంపై సంయుక్త కలెక్టర్ ఎస్. భార్గవ్ తేజ , ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ పై అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాధ్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

## గాయపడిన ఎస్సైని, హెూంగార్డును పరామర్శించిన ఎస్పీ

నరసరావుపేట, మేజర్ న్యూస్: గాయపడిన ఎస్సై హెూంగార్డును పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు శనివారం నరసరావుపేట జిబిఆర్ లో పరామర్శించారు. విధులు నిర్వహించే



భాగంగా వెల్దుర్తి వెళ్లి వస్తున్న నాగార్జునసాగర్ ఎస్సై షేక్ మొహమ్మద్ షఫీ , హెూంగార్డ్ నాగెంద్ర బ్రహ్మం లకు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది.బలమైన గాయాలు తగిలి నరసరావు పేట జిబిఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హెూంగార్డు బ్రహ్మం ను, మాచర్ల రవితేజ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాగార్జునసాగర్ ఎస్ఐ షేక్ మొహమ్మద్ ఎస్పీ పరామర్శించారు. హాస్పిటల్ డాక్టర్లను గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. హెూంగార్డ్ బ్రహ్మానికి మెరుగైన చికిత్స



అందించవలసిందిగా జిబిఆర్ హాస్పిటల్ డాక్టర్కీ, హెూంగార్డు ఆర్ఐ కృష్ణనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు గురజాల డిఎస్పీ ,మాచర్ల రూరల్ సిఐ ,యస్.బి సిఐ బండారు సురేష్ బాబు, హెూంగార్డు ఆర్ ఐ కృష్ణ పాల్గొన్నారు.

## బాపూజీ విద్యాలయమును సందర్శించిన చినజీయర్ స్వామి



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి బైపాస్ రోడ్డు బాపూజీ విద్యాలయంలో డిసెంబర్ 16 నుండి ప్రారంభం కానున్న చాతుర్మాస దీక్ష, కృష్ణ దీక్ష ఏర్పాటు పనులను శనివారం ప్రారంభించారు. తాడేపల్లి సీతానగరం త్రిదండి చినజీయర్ స్వామి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభింపచేశారు.

ఈ సందర్భంగా వై టీ ఆర్ ట్రస్ట్ బాపూజీ విద్యాలయం చైర్మన్ యర్రకుల తులసి రామ్ యాదవ్ మాట్లాడుతూ సీతానగరంలో ఉన్న విజయ కీలాద్రిలో 108 మంది భక్తులకు శ్రీకృష్ణ దీక్షను చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదగా ప్రారంభించారని అన్నారు.

చినజీయర్ మంగళ శాసనాలను బాపూజీ విద్యాలయం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అందచేశారు.

# రాబోయే 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగం

- రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత
- గుంటూరులో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించిన మంత్రి
- అన్ని జిల్లా కేంద్రాల్లోనూ డీస్సీ కోచింగ్ సెంటర్లు
- త్వరలో ఆన్ లైన్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్
- డిసెంబర్ నుంచి సివిల్స్ కోచింగ్
- చంద్రబాబు నేతృత్వంలో 1.80 లక్షల టీచర్ పోస్టుల భర్తీ
- రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం మంత్రి ఎస్. సవిత

గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

రానున్న అయిదేళ్ల కాలంలో 20 లక్షల మందికి ఉద్యోగ, ఉఫాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మాత్యులు ఎస్. సవిత తెలిపారు. శనివారం స్థానిక రాజగారితోటలోని బిసి స్టడీ సర్కిల్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సెక్రటరి పోలా భాస్కర్, కమిషనర్ ఏ మల్లిఖార్జున, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి, గుంటూరు తూర్పు శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ , తో కలసి మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని రిబ్బన్ కత్తిరించి, లాంఛనంగా ప్రారంభించారు. మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించి జ్యోతి వెలిగించి విద్యార్థులతో కలసి మంత్రి కేక్ కట్ చేసి శిక్షణ తరగతులు ప్రారంభోత్సవంపై అభ్యర్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ కార్యక్రమము ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత, వెనుకబడిన తరగతుల సెక్రటరి పోలా భాస్కర్, కమిషనర్ ఏ మల్లిఖార్జున, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణ రావు ఏసు రత్నం , శాసనసభ్యులు నసీర్ అహ్మద్, రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి తో కలసి పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి జ్యోతి వెలిగించి ప్రారంభోత్సవ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మాత్యులు ఎస్. సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నారా చంద్రబాబునాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై చేశారన్నారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నేను కూడా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు ఫైల్ పై సంతకం చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దానిలో భాగంగా గుంటూరు డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రెండు నెలల పాటు ఈ శిక్షణా తరగతుల కొనసాగనున్నాయన్నారు. అభ్యర్థులకు నెలకు రూ.1500 స్టయిఫండ్ తోపాటు రూ. 1000లు పుస్తకాల కొనుగోలుకు అందజేయనున్నామన్నారు. రాబోయే అయిదేళ్లలో 20 లక్షల మంది యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు దేశ విదేశాల్లో కాళ్లకు బలపం కట్టుకుని తిరుగుతున్నారు. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు సులభంగా లభిస్తాయన్నారు. ముఖ్యమంత్రి , విద్యా శాఖ మంత్రి స్ఫూర్తితో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల యువకులు ఎక్కువ టీచర్ పోస్టులు సాధించాలన్న ఉద్దేశంతో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సబ్జెక్టుల వారీగా నిష్ణాతులైన అధ్యాపకులతో కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖ అందిస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకుని, బీసీ అభ్యర్థులు ఎక్కువ టీచర్ పోస్టులు సాధించాలని మంత్రి ఎస్. సవిత పిలుపునిచ్చారు.

త్వరలో ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభం

ఆఫ్ లైన్ లో అవకాశం లభించని వారికోసం ఆన్ లైన్ లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ అందివ్వనున్నట్లు మంత్రి ఎస్. సవిత వెల్లడించారు. ఇందుకు ప్రత్యేక వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. తమకు నచ్చిన సమయంలో ఓపెన్ చేసి క్లాసు వినేలా వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఈ వెబ్ సైట్ లో అధ్యాపకుల వీడియోలతో పాటు పాత క్వశ్చన్ పేపర్లు, టెస్ట్ పేపర్లుం అందుబాటులో ఉంచనున్నామన్నారు. అర్హులందరికీ ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ కోచింగ్ ఇవ్వనున్నామన్నారు.

● డిసెంబర్ నుంచి సివిల్స్ కోచింగ్

యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ముఖ్యంగా బీసీ బిడ్డలు అత్యున్నత స్థానాల్లో నిలవాలన్నది ఆయన ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి ఆశయం మేరకు డీఎస్సీకి మాత్రమే కాకుండా బీసీ బిడ్డలకు సివిల్స్ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. డిసెంబర్ నుంచి తొలుత 100 మందికి సివిల్స్ కోచింగ్ అందివ్వనున్నామన్నారు. ఇప్పటికే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించామన్నారు. భవిష్యత్తులో నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా నిరుద్యోగ యువత అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా శిక్షణ అందజేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 1.80 లక్షల టీచర్ పోస్టుల భర్తీ చంద్రబాబు వస్తే జాబులు వస్తాయని గుర్తెరిగే రాష్ట్రంలో యువత ఇటీవల జరిగిన ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విజయాన్ని కూటమికి కట్టబెట్టారని మంత్రి ఎస్. సవిత తెలిపారు. 1994కు ముందు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో టీచర్ పోస్టులు భర్తీ చేసేవారన్నారు. తరవాత వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారన్నారు. గడిచిన 30 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వాల నేతృత్వంలో 2.20 లక్షల ఉపధ్యాయ పోస్టులను నోట్ ఫై చేయగా 1.80 లక్షల పోస్టులను భర్తీ చేశామన్నారు. త్వరలో మరో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయలేదన్నారు. అయిదేళ్ల తరవాత ఎన్నికలకు రెండు నెలల ముందు తూతూ మంత్రంగా డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ జగన్ హడావిడి చేసి, నిరుద్యోగ యువతను మోసం చేశారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సెక్రటరి పోలా భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిల్స్ ను బలోపేతం చేసే దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మెగా డీఎస్సీ కోచింగ్ నాంది ప్రస్థానం అని తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాలలోని బీసీ స్టడీ సర్కిల్స్ లో 220 మంది చొప్పున 5,720 మందికి మెగా డీఎస్సీ కి శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆఫ్ లైన్ తో పాటు ఆన్లైన్ కోచింగ్ ఇవ్వటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిల్స్ బలోపేతంలో భాగంగా రాష్ట్రంలోని నాలుగు జోన్లలో ఒక్కో స్టడీ సర్కిల్ ను పూర్తి స్థాయి మౌలిక సౌకర్యాలతో తీర్చిదిద్దే సంస్కరణలు అమలు చేసేలా ప్రణాళికలు రూపోందిస్తున్నామన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పోటీ పరీక్షలకు అవసరమైన సిలబస్ తో ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్యాచ్ చోప్పున యువతీ, యువకులు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రస్తుతం విజయవాడ గొల్లపూడి లో 100 మందికి సివిల్ సర్వీస్ పరీక్షలకు శిక్షణ ఇవ్వటాన్ని ప్రారంభిస్తున్నామని, త్వరలోనే సీఆర్డీఏ పరిధిలో ఐదు ఎకరాల స్థలంలో రాష్ట్ర స్థాయిలో బీసీ స్టడీ సర్కిల్ పూర్తి స్థాయి మౌలిక సౌకర్యాలతో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో రూ.39,700 కోట్లు బీసీ వెల్ఫేర్ కు కేటాయించటం జరిగిందన్నారు. దీనిలో బీసీలకు ప్రత్యేకంగా ఖర్చు చేయటానికి రూ. 19,000 కోట్లు కేటాయిచటం జరిగిందన్నారు. గతంలో నిలిపివేసిన కేంద్ర ప్రభుత్వ పథకాలు, బ్యాంక్ లింకేజీ ద్వారా బీసీ కార్పోరేషన్ ఎకనమిక్ డెవల్మేంట్ పథకంను తిరిగి అమలు చేయటానికి ఆర్దిక సహాయం కోసం రూ.900 కోట్లు కేటాయించటం జరిగిందన్నారు. బీసీలలో 138 కులాలు నాలుగు గ్రూప్ లు కు బ్యాంకు లింకేజీ ద్వారా దాదాపు రూ. 700 కోట్లు, కేంద్ర పథకాల ద్వారా రూ.200 కోట్లు సమకూర్చుకొని యువతకు స్వయం ఉపాధి పథకాలకు నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు. బీసీ ఏ లోని డీ నోటిఫైడ్ కులాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకం సీడ్ ద్వారా రూ.200 కోట్లు తో యాక్షన్ ప్లాన్ రూపొందించటం జరిగిందన్నారు. బీసీలలో అన్ని కులాలలో ఆర్ధిక అభివృద్ధిని స్టడీ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, దీని ద్వారా అన్ని కులాలకు సమానం అభివృద్ధికి ప్రభుత్వం సహాయం అందించేందుకు కృషి చేస్తుందన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతున్న ఆర్ధికంగా వెనుకబడిన తరగతుల అభ్యర్ధులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ప్రభుత్వం ఉచిత శిక్షణ ను ప్రారంభించిందన్నారు. ప్రతి జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్ లో 200 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ విధ్యార్దులతో పాటు 20 మంది ఈడబ్ల్యుఎస్ విధ్యార్దులకు ప్రతి నెలకు రూ.1500 స్టైయిఫండ్, పుస్తకాలు రూ.1000 అందిస్తూ 60 రోజుల శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేయనుండగా జిల్లాలో 1000 పోస్టుల వరకు భర్తీ చేయనున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్ధులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి అభ్యర్దులు ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర గౌడ కార్పోరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి మాట్లాడుతూ విద్య ద్వారా అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి వెనుకబడిన తరగతులకు విద్యా సౌకర్యాలు కల్పించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమానికి బడ్జెట్ లో భారీగా నిధులు కేటాయించారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించటానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ ప్రకటిస్తే అదే స్ఫూర్తితో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత బీసీ స్టడీ సర్కిల్స్ ను స్వర్ణ యుగం చేయటానికి మొదటి సంతకం చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్స్ లో 5,760 మంది యువతకు మెగా డీఎస్సీకి శిక్షణ ఇవ్వటం మహత్తర కార్యక్రమం అన్నారు.

శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణ రావు మాట్లాడుతూ 2018 నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది నిరుద్యోగులకు ప్రభుత్వం 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయటం అభ్యర్ధులకు శుభశూచకం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ స్టడీ సర్కిల్ లో మెగా డీఎస్సీకి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు హృదయపూర్వకంగా అబినందనలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలో రానున్న విద్యాసంవత్సరం జూన్ 12 న పాఠశాలలు పున: ప్రారంభం అయ్యే నాటికి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంపికయిన అభ్యర్ధులు ఉపాధ్యాయులుగా పాఠశాలలో ఉంటారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇవ్వటం జరిగిందని, అభ్యర్ధులందరూ నోటిఫికేషన్ గురించి ఆలోచించకుండా శ్రద్ధగా చదువుకోవాలన్నారు. వయోపరిమితి పెంచటానికి, తెలంగాణలో తరహాలో జిల్లాకు ఒకేరోజు పరీక్ష నిర్వహించే అంశాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరిశీలిస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. బీసీ స్టడీ సర్కిల్ లో మంచి ఫ్యాకల్టీతో శిక్షణ అందించాలన్నారు. జిల్లాలో 1995 లో ప్రారంభించిన బీసీ స్టడీ సర్కిల్ అద్దె భవనంలోనే కొనసాగుతుందని, సొంత భవనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు ఏసు రత్నం మాట్లాడుతూ బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా అందిస్తున్న మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ ద్వారా బడుగు, బలహీన తరగతులకు మేలు జరుగుతుందన్నారు. ఆర్ధిక భారం ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అభ్యర్ధులు సద్వినియోగం చేసుకొవాలన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఇచ్చిన మేరకు కూటమి ప్రభుత్వం ఎర్పడిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 16,347 ఉద్యోగాల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కు మెదటి సంతకం చేశారన్నారు. ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ను అందిపుచ్చుకోవటానికి బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 5, 720 మందికి మెగా డీఎస్సీ కి ఉచిత కోచింగ్ ఇవ్వటానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మంచి ఆలోచన చేసినందున ప్రత్యేకంగా దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించిన శ్రీరామకృష్ణ సేవాసమితి



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమం నందు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ముందుగా కంప్యూటర్ టీచర్ నాగ సురేష్ కుమార్ తో కలిసి మెట్టు గోవింద రెడ్డి గారు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు గోవింద రెడ్డి గారు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో నిరుద్యోగ యువతీ యువకులకు కొంతమేరకైనా ఉపాధి కల్పన కావాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని ఆ మేరకు మేము ముందుగా కంప్యూటర్ బేసిక్స్ ను వారికి ఉచితంగా నేర్పేందుకు ఈ యొక్క శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గత వేసవి సెలవుల్లో కూడా విద్యార్థిని, విద్యార్థులకు అనేక మందికి ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించామని ఈ సంవత్సరం కూడా వేసవి సెలవుల్లో విద్యార్థి, విద్యార్థులకు ఉచిత కోచింగ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు . ఇంకా ఎవరైనా కంప్యూటర్ ఉచిత శిక్షణ తరగతులకు హాజరు కావలసిన వారు ఉంటే హాజరై పేరు నమోదు చేసు గో గలరని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు ఎం పాపి రెడ్డి గారు, షేక్ చినలాలు సాహెబ్ గారు, ఉపాధ్యాయులు గంధ్రకోట ప్రసాద్ గారు, చంద్ర రావు గారు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ల వన సమారాధన కార్యక్రమం





వినుకొండ మేజర్ న్యూస్:– శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో రెడ్ల వన సమారాధన కార్యక్రమం నేడు వెల్లటూరు రోడ్డులో గల రెడ్ల సంగం భవనం నందు జరుగుతుందని అధ్యక్షులు ఆరే శివారెడ్డి, సెక్రటరి సుధాకరరెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమములో రెడ్ల ప్రముఖులు మొరుగులు వేణుగోపాల్ రెడ్డి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని, వీరి చేతుల మీదుగా ఆర్చి శంకుస్థాపన మరియు పేద విద్యార్థులకి స్కాలర్షిప్, మహిళలకి లక్కీ డిప్ ద్వారా బహుమతులు ఉంటాయని, మహిళల కోలాటం, పిల్లల భరతనాట్యం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. కావున వినుకొండ నియోజకవర్గంలో ఉన్న రెడ్డి సోదర సోదరీమణులు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జక్కిరెడ్డి చిన్న సుబ్బారెడ్డి, జెక్కిరెడ్డి సంజీవరెడ్డి, కొండారెడ్డి చెన్నకేశవరెడ్డి గంధం బాల్రెడ్డి మొలక రామ తులసి రెడ్డి సోము వెంకటేశ్వర్ రెడ్డి జనపాల వెంకటేశ్వర్ రెడ్డి తుమ్మ రామకృష్ణారెడ్డి ఎరుకుల రెడ్డి లాయర్ రమణారెడ్డి మాలపాటి భాస్కర్ రెడ్డి నారాయణరెడ్డి కొత్త కృష్ణారెడ్డి లీల అంజిరెడ్డి బిక్కి మేడం నారాయణరెడ్డి జై కృష్ణారెడ్డి రొడ్డ శ్రీనివాసరెడ్డి బలరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



నరసరావుపేట, మేజర్ న్యూస్ నరసరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ కోడెల శివప్రసాద రావు స్టేడియంలో జర్నలిస్టుల కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నరస రావుపేట విలేకరులు. జిల్లా సమాచార శాఖ అధికారిణి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో ప్లాన్ ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలి

## ం. నగర కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు నగర పాలక సంస్థ అనుమతించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు ఉండాలని, ర్యాంపులతో డ్రైన్లు ఆక్రమించకుండా చూడాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళికా అధికారు లను ఆదేశించారు. శనివారం ఉదయం రోజువారి పర్యటనలో భాగంగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు తనిఖీల నిమిత్తం శ్యామల నగర్, బృందావన్ గార్డెన్స్,రెడ్డిపాలెం ప్రాంతాలలో పర్యటించి, నిబంధనల ప్రకారం అనుమతించిన భవన నిర్మాణాలు ఉన్నది లేనిది ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. అపార్ట్మెంట్ల వద్ద ర్యాంపులు డ్రైన్లు రోడ్లు పైకి ఉండుట గమనించి, వెంటనే ర్యాంపులు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనతరం పర్యటనలో భాగంగా గుజ్జన గుండ్ల సెంటర్ నుండి చేబ్రోలు హనుమయ్య కంపెనీ వరకు తొలగించిన వీధి వ్యాపారులు , పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి పర్యటించి, ట్రాఫిక్ అనంతరాయం కలుగకుండా వెడింగ్ హాకర్స్ జోన్స్ ఏర్పాటు చేయాలని ప్రణాళిక , ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



గుజ్జనగుండ్ల జంక్షన్ నందు తొలగించిన తోపుడు బండ్ల వీధి వ్యాపారులకు హాకర్ వెండింగ్ జోన్స్ 3 రోజుల్లో వీధి వ్యాపారదారులకు ప్రత్యేకంగా స్ట్రీట్ వెండింగ్ జోన్లు ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని, ప్రతి ఒక్క వీధి వ్యాపారి రోడ్లు, డ్రైన్లు అక్రమించకుండా సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ప్రణాళిక అధికారులు మార్కింగ్ వేయాలని, ఇంజనీరింగ్ అధికారులు ప్లాట్ ఫారం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరు పర్యటనలో కార్పొరేటర్ మానం పద్మశ్రీ , సిటీ ప్లానర్ రాంబాబు, ఎ.సి.పి రహమాన్, టి.పి.యస్ సత్యనారాయణ, డి.ఈ.ఈ లు, ఎ.ఈ లు , బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి వెన్నుముక వంటి రైతులను గౌరవించడం మనందరి బాధ్యత

## గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య



**గన్నవరం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** దేశానికి వెన్నుముక వంటి రైతులను గౌరవించడం మనందరి భాద్యతగా గుర్తించాలని గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య తెలిపారు. స్థానిక గౌడపేట రామాలయంలో శనివారం శ్రీపరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో కృతజ్ఞత దినోత్సవంలో భాగంగా రైతులకు పారా, తట్ట, తువాలు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఎండ, వాన లెక్క చేయకుండా రైతులు ఆరుగాలం శ్రమించి దేశానికి అవసరమైన ఆహార ఉత్పత్తులను పండిస్తున్నారని చెప్పారు. వీరి కష్టాన్ని గుర్తించి సముచితంగా సత్కరించడం అభినందనీయమన్నారు. సేవా సమితి సభ్యులు పి. పద్మావతి మాట్లాడుతూ...కృతజ్ఞత దినోత్సవంలో భాగంగా దేశానికి సేవలందిస్తున్న వర్గాలను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రైతులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కుటుంబ, సంఘంలోని ప్రజల్లో కృతజ్ఞత భావాన్ని పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిద్దిద్దవచ్చని తెలిపారు. పుర ప్రముఖులు నిడమర్తి నాగేశ్వరరావు, సంఘ సభ్యులు జి. దుర్గ, పి. శివపార్వతి, అరుణ కుమారి, శ్రీనివాసరావు, కోటమ్మ, నాగలక్ష్మి, వీరాస్వామి, గోపాలం తదితరులు పాల్గొన్నారు.



## రైతులను గౌరవించడం మనందరి భాద్యత

### గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య

**గన్నవరం, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** దేశానికి వెన్నుముక వంటి రైతులను గౌరవించడం మనందరి భాద్యతగా గుర్తించాలని గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య తెలిపారు. స్థానిక గౌడపేట రామాలయంలో శనివారం శ్రీపరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో కృతజ్ఞత దినోత్సవంలో భాగంగా రైతులకు పారా, తట్ట, తువాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ఎండ, వాన లెక్క చేయకుండా రైతులు ఆరుగాలం శ్రమించి దేశానికి అవసరమైన ఆహార ఉత్పత్తులను పండిస్తున్నారని చెప్పారు. వీరి కష్టాన్ని గుర్తించి సముచితంగా సత్కరించడం అభినందనీయమన్నారు. సేవా సమితి సభ్యులు పి. పద్మావతి మాట్లాడుతూ... కృతజ్ఞత దినోత్సవంలో భాగంగా దేశానికి సేవలందిస్తున్న వర్గాలను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రైతులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కుటుంబ, సంఘంలోని ప్రజల్లో కృతజ్ఞత భావాన్ని పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిద్దిద్దవచ్చని తెలిపారు. పుర ప్రముఖులు నిడమర్తి నాగేశ్వరరావు, సంఘ సభ్యులు జి. దుర్గ, పి. శివపార్వతి, అరుణ కుమారి, శ్రీనివాసరావు, కోటమ్మ, నాగలక్ష్మి, వీరాస్వామి, గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత, నటుడు పోసాని పై పోలీసులకు ఫిర్యాదు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** టీటీడీ చైర్మన్, టీవి5 చైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత, నటుడు పోసాని కృష్ణ మురళిపై శనివారం అవనిగడ్డ పోలీస్ స్టేషన్ లో నియోజకవర్గ టీవీ5 రిపోర్టర్ సుబ్బారావు ఫిర్యాదు చేశారు. సీఐ యువ కుమార్ సమక్షంలో ఎస్ఐ శ్రీనివాసరావుకు ఫిర్యాదు అందచేశారు. పోసాని వ్యాఖ్యలు హిందువులను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోసాని వ్యాఖ్యలు అల్లర్లు, గొడవలు తెచ్చేందుకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు పేర్కొన్నారు




### మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తినాయుడు మృతి

## తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు

### సీనియర్ టి.డి.పి. నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

**హనుమాన్ జంక్షన్, నవంబర్ 16, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా చంద్రగిరి మాజీ శాసనసభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు శనివారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాద్ ఏ.ఐ.జి ఆసుపత్రిలో మరణించటం జరిగింది. ఈ సందర్భంగా బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ లో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి ఆధ్వర్యంలో నారా రామ్మూర్తినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ 1994–1999 మధ్య కాలంలో చంద్రగిరి శాసనసభ్యులుగా పనిచేసిన రామ్మూర్తినాయుడు నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, తుదిశ్వాస వరకు నీతి, నిజాయితీతో పనిచేసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారని, చలనచిత్ర రంగానికి క్రమశిక్షణగల తన కుమారుడు, మంచి నటుడు నారా రోహిత్ ను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల ధశరథరామయ్య, గ్రామ టి.డి.పి నాయకులు మొక్కపాటి సత్యనారాయణ, మొవ్వా పూర్ణచంద్ర రావు, కనకవల్లి శేషగిరిరావు, కాట్రు పాపారావు, కసుకుర్తి వెంకట నరసింహారావు, వీర్ల సుబ్బయ్య, కసుకుర్తి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ చల్లపల్లి వి ఆర్ కె నగర్ వారి ఆధ్వర్యంలో లయన్ నర్రా రమాదేవి సాయిబాబు మల్టీ పర్పస్ సర్వీస్ సెంటర్ ఉచిత కంటి శుక్లముల పరీక్షా శిబిరం నిర్వహించారు.. ఈ శిబిరం లో డాక్టర్ వెంకటరావు 45 మంది పేషెంట్స్‌కు పరీక్షలు నిర్వహించగా 13 మంది ఐ వో ఎల్ ఆపరేషన్‌కు ఎంపిక కావడంతొ ఆపరేషన్ కొరకు గూడూరు లోని సాయి నేత్ర వైద్యాలయమునకు రిఫర్ చేసారు. ఈ క్యాంపు నకు లయన్ తగిరిశ సాంబశివరావు కుటుంబ సభ్యులు మండవ మనోజ్ చౌదరి, భానుజ సాయి, చిరంజీవి లషిక చౌదరి, దొప్పలపూడి హవిష్ చౌదరి. ఆర్థిక సహాయం అందించారు. ఈ క్యాంపు పర్యవేక్షణ జిల్లా అడిషనల్ కార్యదర్శి లయన్ నర్రా సాయిబాబు, అధ్యక్షులు లయన్ రాయపాటి రాధాకృష్ణ, కార్యదర్శి లయన్ కస్తూరి వెంకట వరప్రసాద్, లయన్ కంఠంనేని సుధాకర్, లయన్ ఉప్పల సాంబశివరావు జిల్లా కాబినెట్ సభ్యుడు లయన్ తగిరిశ సాంబశివరావు పర్యవేక్షించారు.

## వైఎస్ఆర్ మత్స్యకార భరోసాకు ఎన్టీఆర్ పేరు పెట్టాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పేరును ఎన్టీఆర్ మత్స్యకార భరోసాగా మార్చాలని టీడీపీ నేత ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయ న విలేఖర్ల మాట్లాడుతూ మత్స్యకార భరోసా పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసి నవంబర్ 21 ప్రపంచ మత్స్యకార దినోత్సవం నాడు వారి బ్యాంకు ఖాతాలకు జమ అయ్యేటట్లు గా చర్యలు తీసుకోవాలన్నారు.ఆరోజు మత్స్యకారులు వేటకు వెళ్లకుండా గ్రామాలలో పండుగ జరుపోకుంటారన్నారు. భరోసా డబ్బులు వారి కుటుం బాలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. వైఎస్ఆర్ మత్స్యకార భరోసాకు అంకురార్పణ జరిగింది, సంక్షేమ పథకాలు అమలు జరిపింది ఒక్క టీడీపీ ప్రభుత్వంలోనే అని తెలిపారు..

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ 2 అన్నపురెడ్డి పిచ్చయ్య అన్నారు . స్థానిక గ్రేడ్ 1 గ్రంథాలయంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి ప్రభుదాస్ అధ్యక్షతన శనివారం జరిగిన కార్యక్రమంలో పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు తొలుత గ్రంథాలయాల ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథ్, పాతూరి నాగభూషణం అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 4,5,6,7 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం చిత్రలేఖనం పోటీలు నిర్వహించి డిగ్రీ విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వారోత్సవాల ముగింపు 20 వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ విశ్రాంతి అధికారి రాజులపాటి ప్రసాద్ సింహాద్రి రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# చిరు సంచులను సందర్శించిన వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల లో వేంచేసి ఉన్న ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారు సార్వ సాగు వరిలో భాగంగా చిరు సంచులు ప్రదర్శనకు ఆర్ జి ఎల్ 7034 ఆర్ జి ఎల్ 7039 రకాలను కెవికె పరిధిలో వున్న రైతులకు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా కృష్ణా డెల్టాలో ప్రాముఖ్యంగా సాగు చేస్తున్న వరి రకాలు... ఎం టి యు 1061, 1318, 1262 ఇంకా చాలా రకాల రూపకర్త డా. పి. వి. సత్య నారాయణ, పరిశోధన సంచాలకులు కొడాలి గ్రామం శివారు లోని ఎం. కోటేశ్వరరావు క్షేత్రం వున్న చిరు సంచులు రకాలు ఆర్ జి ఎల్ 7034, 7039 సందర్శించారు. ఈ సందర్భంగా సత్యనారా యణ మాట్లాడుతూ.. ఆర్ జి ఎల్ 7039, ఆర జి ఎల్ 7034 రకాల గింజలు నాణ్యంగా, నాము పిలకు తక్కువగా ఉండటమే కాకుం డా దోమపోటు, అగ్గి తెగులు, ఎండు తెగులు తట్టుకుంటాయన్నారు. తక్కువ ఎత్తులో ఉండి.. పంట పడిపోదని వివరించారు. 155 రోజుల వ్యవధిలో ఎకరాకు 40 నుంచి 45 బస్తాల దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా డైరెక్టర్ కె. పార్థసారథి, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డా. డి.సుధారాణి, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. బి. నవీన్లతో పాటు శాస్త్రవేత్తలు డా. వి.మంజువాణి, డా. పద్మవతి, డా.ఎం.వెంకటలక్ష్మి, యశ్వంత్ కుమార్, కేవీకె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

## నగర కమిషనర్ వెల్లడి



గుంటూరు, మేజర్ న్యూస్: నగరంలోని వీధి వ్యాపారులు గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తు చేసుకొనుటకు సోమవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం నగర పాలక సంస్థ సర్కిల్ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ప్రతి ఒక్క తోపుదు బండి వీధి వ్యాపారి గుర్తింపు కార్డు పొందుటకు నగర పాలక సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో ట్రాఫిక్ కి అవరోధంగా మురుగు పారుదలకి అడ్డుగా డ్రైన్ల మీద వీధి వ్యాపారులు చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ అడ్డంకిగా ఉన్నారన్నారు. నగరంలోని ప్రతి ప్రధాన రహదారులను దశలవారిగా తొలగించడం జరుగుతుందని తెలిపారు. తొలగించిన ప్రాంతాల్లో స్ట్రీట్ వెండర్లకు జిఎంసి ద్వారా గుర్తింపు కార్డు అందించడానికి ఈ నెల 18 సోమవారం ఉదయం నుండి నగర పాలక సంస్థలోనూ బృందవాన్ గార్డెన్స్ లోని సర్కిల్ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నగరంలోని నగర పాలక సంస్థ గుర్తింపు కార్డు ఉన్నవారు మరియు లేని వారు విధిగా అందరూ వ్యక్తిగత ఫోటో (వ్యాపారం చేయుచున్న పాస్ పోర్ట్ ఫోటో), కుటుంబ సభ్యుల ఫోటో (14 సంవత్సరాలు మించిన వారు మాత్రమె), డిక్లరేషన్ పత్రం, నివాసపత్ర ఆధారం, గతంలో స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డు నకలు , నగర పాలక సంస్థ జారీ చేసి గుర్తింపు కార్డు నకలు, ఆధార్ కార్డు, అర్జీదారుని ఫోన్ నెంబర్, బ్యాంకు ఎకౌంటు నకలు తదితర గుర్తింపు పాత్రలతో ప్రత్యేక కౌంటర్ల వద్ద నగర పాలక సంస్థ కౌంటర్ల యందు అందించే అర్జీలను పూర్తి చేసి సమర్పించాలన్నారు. అర్జీలను స్క్రూటినీ చేసి, శాశ్వత గుర్తింపు కార్డులను వీలైనంత త్వరలో మంజూరు చేస్తామని, వీటి ఆధారంతో జోన్ల కేటాయింపు చేపడతామన్నారు. నగర పాలక సంస్థ స్ట్రీట్ వెండింగ్ జోన్ల డిసెంబర్ 10 నాటికి ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రధాన రోడ్లు డ్రైన్లను ఆక్రమించకుండా డ్రైన్ వెనుకవైపు వ్యాపారాలు చేసుకొని నగర పాలక సంస్థకు సహకరించాలన్నారు. జోన్లు ఏర్పాటు ఐన తరువాత పూర్తి స్థాయిలో కేటాయించిన రెడ్, గ్రీన్, అంబర్ జోన్లకు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నగర పాలక సంస్థ అధికారులు మరియు సిబ్బంది ఇబ్బందులకు గిరిచేస్తే నేరుగా తమ సంప్రదించాలన్నారు. కొంతమంది దళారుల ముసుగులో ప్రజాప్రతినిధుల పేర్లను వినియోగిస్తూ నగర పాలక సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని మరియు వీధి వ్యాపారులను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఇప్పటికే పిర్యాదులు అందాయని, బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పల్నాడు హాస్పిటల్స్‌లో ఉచితంగా మోకాలు చిప్పలు మార్పిడి

### చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనవరి నుండి ఆంధ్రాలో ఎవరికైనా ఉచితంగా చేస్తాం



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ నవంబర్ 16 పిడుగురాళ్ల పట్టణంలో పల్నాడు హాస్పిటల్స్ లో జనవరి నుండి ఉచితంగా మోకాలు చిప్పల మార్పిడి ఆపరేషన్లు చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా చేస్తున్నా మని పల్నాడు హాస్పిటల్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో మోకాళ్ళ నొప్పులతో ఎంతోమంది బాధపడుతున్నారని ఆపరేషన్ చేయించుకుందామంటే ఆర్థిక స్తోమత సరిగ్గా లేక చేయించుకోలేక నొప్పులతో బాధపడుతున్నారని అటువంటి వారికి చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని వారికి ఉచితంగా మా ట్రస్ట్ ద్వారా ఆపరేషన్ చేసి మందులు కూడా ఉచితంగా ఇస్తామని జనవరి 2025 నుంచి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు దీని విధి విధానాలు త్వరలో ప్రకటిస్తామని డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.

## న్యాయవాది దారా చెన్నయ్యకు మాతృ వియోగం..

గుంటూరు మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల బారి అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది న్యాయవాది దారా చెన్నయ్య కు మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి దారా శారమ్మ శనివారం సాయంత్రం అనారోగ్య కారణంగా తుది శ్వాస విడిచినారు. మాతృమూర్తి అంత్యక్రియలు నేడు మధ్యాహ్నం 1: గంటకు మాచర్ల నియోజకవర్గం కారంపూడి లో స్వగృహము నుంచి పరమవుతుందని చెన్నయ్య తెలిపారు.



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సంధర్భంగా శ్రీ సుబ్బ రాయ అంటే నారాయణ కళాశాల గ్రంథాలయంలో అరుదైన పుస్తకాలు ప్రదర్శన అని, మహాత్మా గాంధీ జీవిత చరిత్రపై ఫోటోగ్యాలరీ ప్రదర్శన శని వారం ఏర్పాటు చేశారు.

– నరసరావుపేట, మేజర్ న్యూస్

## దళితులపై దాడుల్లో బిజెపి పాలిత రాష్ట్రాలే టాప్

గుంటూరు మేజర్ న్యూస్ : 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు అధికమయ్యాయి. ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై అఘాయిత్యాలు మరింత ఎక్కువయ్యాయి. మోడీ 3.0 ప్రభుత్వంలో మిత్రపక్ష పార్టీగా ఉన్న జెడియు అధికారం ఉన్న బీహార్లో తాజాగా 21 పైగా దళితుల ఇళ్లకు నిప్పు పెట్టిన ఉదంతం తాజాగా వెలుగులోకి వచ్చింది.

ఈ నేపథ్యంలో బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 2022లో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తాజాగా విడుదల చేసిన ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయి. ఉత్తరప్రదేశ్లో ఎస్సీలపై దాడులకు పాల్పడిన కేసులు దాదాపు 23 శాతం, రాజస్థాన్లో 16 శాతం, ఎస్టీలపై అఘాత్యాలకు పాల్పడిన కేసులు 30 శాతం మధ్యప్రదేశ్లో నమోదయ్యాయని నివేదిక తెలిపింది.2022లో ఎస్సీ (షెడ్యూల్ కులాలు) చట్టం కింద 51,656 కేసులు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్లో 12,287 (23.78 శాతం), రాజస్థాన్ 8,651 (16.75 శాతం), మధ్యప్రదేశ్ 7,732 (14.97 శాతం), బీహార్ 6,799 (13.16 శాతం), ఒడిశా 3,576 (6.93 శాతం), మహారాష్ట్ర 2,706 (5.24 శాతం) కేసులు నమోదయ్యాయి.

ఈ ఆరు రాష్ట్రాల్లోనే ఎస్సీ చట్టం కింద 81 శాతం కేసులు నమోదవడం విశేషం. 2022లో భారతీయ శిక్షాస్మృతితో కలిపి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద దేశ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ చట్టం కింద 52,866 కేసులు నమోదైతే ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, హర్యానా, గుజరాత్, కేరళ వంటి 13 రాష్ట్రాల్లోనే దాదాపు 97.7 శాతం నమోదయ్యాయని ఈ నివేదిక తెలిపింది.ఈ 13 రాష్ట్రాల్లో ప్రత్యేకించి 2022లో ఎస్టీలపై 9,735 కేసులు నమోదయ్యాయి. వీటిల్లో 2,979 (30.61 శాతం) కేసులతో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. ఇక 2 ,498 (25.66 శాతం)లతో రాజస్థాన్ రెండోస్థానంలో ఉంది.

ఆ తర్వాతి స్థానాల్లో ఒడిశా 773 (7.94 శాతం), మహారాష్ట్ర 691 (7.10 శాతం), ఆంధ్రప్రదేశ్ 499 (5.13 శాతం) వున్నాయి.ఈ కేసుల చార్జిషీట్లు, దర్యాప్తులకు సంబంధించిన వివరాలను కూడా ఈ నివేదిక వెల్లడించింది. ఎస్సీ సంబంధిత కేసుల్లో 60.38 శాతం ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు ఈ నివేదిక తెలిపింది. అయితే 14.78 కేసుల్లో తప్పుడు వాదనలు లేదా సాక్ష్యాధారాలు సరిగ్గా లేకపోవడం వంటి కారణాల వల్ల వాటిని క్లోజ్ చేయడం జరిగిందని ఈ నివేదిక వెల్లడించింది. 2022 చివరి నాటికి 17,166 కేసుల విచారణ పెండింగ్‌లో వున్నాయి. ఇక ఎస్టీ సంబంధిత కేసుల్లో 14.71 శాతం కేసులు విచారణ వంటివేమీ లేకుండానే క్లోజ్ అవగా, 2,702 కేసుల్లో విచారణ కొనసాగుతోంది.ఈ చట్టం కింద ఉన్న కేసులకు నేరారోపణ రేటు తగ్గిందని తాజా నివేదిక తెలిపింది. 2020లో నేరారోపణ రేటు 39.2 శాతం ఉంటే.. 2022లో 32.4 శాతానికి పడిపోయింది.

ఈ చట్టం ప్రకారం కేసులను నిర్వహించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులు సరిపోవడం లేదని తాజా నివేదిక ఎత్తిచూపింది. 14 రాష్ట్రాల్లో 498 జిల్లాల్లో 194 జిల్లాలు మాత్రమే కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేశాయి.కుల ఆధారిత హింసను అరికట్టడానికి, బలహీన వర్గాలకు రక్షణ కల్పించడానికి జిల్లా యంత్రాంగాల జోక్యం అవసరమని ఈ నివేదిక నొక్కి చెప్పింది. దళితులపై అఘాయిత్యాలు అరికట్టాలంటే కచ్చితంగా ప్రొటెక్షన్ సెల్స్ అవసరమని ఈ నివేదిక చెప్పింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జారండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మేఘాలయ, మిజోరాం, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, తమిళనాడు, తెలంగాణ, త్రిపుర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్, అండమాన్ నికోబార్ దీవులు, చండీగఢ్, ఢిల్లీ, జమ్మూ అండ్ కాశ్మీర్, లడఖ్, పుదుచ్చేరిలు ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్స్ ఏర్పాటు చేశాయని నివేదిక తెలిపింది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి వారి ఫిర్యాదులకు నమోదు చేసుకోవడానికి ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో బీహార్, చత్తీస్‌గఢ్, జారండ్, కేరళ, మధ్యప్రదేశ్‌లు ఉన్నాయి.